www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 28, నవంబర్ 2024 పేజీలు: 04



# నిబంధనల మేరకు ధాన్యం కొనుగోళ్లు

- ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి
- ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



కొత్తగూడ, (నేటి ఫోకస్ న్యూస్) -నవంబర్ 27: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో మిగతా 2లో..



# ఆఫీసర్స్.. బీ అలర్ట్!

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- పలు శాఖల అధికారుల పని తీరుపై ఫిర్యాదులొస్తున్నాయ్
- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక
- సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి
- పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి
- అన్ని శాఖల అధికారులను అడిషనల్ కలెక్టర్ సమన్వయం చేసుకోవాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ బ్యూరో, కొత్తగూడెం-నవంబర్ 27: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు మిగతా 2లో..



# రైతు పండగ సదస్సుపై ముఖ్య నాయకుల భేటీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- విజయవంతం చేయాలని పిలుపు

వివరాలు 02లో..

# తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

- మహా విజయ సంకల్ప పాదయాత్ర తొలిరోజు విజయవంతం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్

వివరాలు 02లో..



నేటి ఫోకస్ న్యూస్
గురువారం 28, నవంబర్ 2024

## ప్రభుత్వ నిబంధనల మేరకు

# ధాన్యం కొనుగోలు






(మొదటిపేజీ తరువాయి..)

సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చుర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల,కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు.



# ఆఫీసర్స్.. బీ అలర్ట్!



(మొదటిపేజీ తరువాయి..)

సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చుర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల,కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన

# హామీలు అమలు చేయాలి



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-నవంబర్ 27:**

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ నుండి వేములవాడ వరకు మహా విజయ సంకల్పం పాదయాత్రను మొదటి రోజు ప్రారంభం చేసి సుమారు 20 కిలోమీటర్ల వరకు పాదయాత్రను కొనసాగించారు. ఈ మహా పాదయాత్రలు తెలంగాణ 33 జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు కంటే ముందే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిక్లేర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు వనగంటి ఆనంద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, వివిధ జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు తదితరులు అధిక సంఖ్యలో మహా పాదయాత్రలో పాల్గొన్నారు.

## రైతు పండుగ సదస్సుపై

# ముఖ్య నాయకుల భేటీ

**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 27:**

అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిర్వహించిన అచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నవంబర్ 28 సదస్సు మరియు నవంబర్ 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండుగ రైతు సభ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించిన విషయాలపై చర్చించడం జరిగినది. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు పండుగకు అచ్చంపేట నియోజకవర్గం నుండి రైతులు ఈ యొక్క సదస్సుకు పాల్గొనవలసిందిగా కోరుచున్నారు ఈ రైతు పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిషత్ ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు ఈ యొక్క సదస్సులో 150 స్టాల్ ను ఏర్పాటు చేసి రైతు యొక్క సందేశ సందేహాలను నివృత్తి చేయడానికి ఈ యొక్క సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి రైతులందరూ ఈ యొక్క సదస్సులో పాల్గొని సేంద్రీయ పద్ధతులపై అవగాహన కల్పించుకోవాల్సిందిగా కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం లోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ,పార్టీ అనుబంధ సంఘాలు, ఎస్టి, ఎస్సీ, బీసీ,మైనార్టీ,ఓ బి సి సేల్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్, సేవాదళ్, సోషల్ మీడియా, ఐ ఎన్ టి యు సి అభిమానులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి

**జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.**

**జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్ కు వినతి**



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతునా ్నరన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల లోటు – సమాజానికి చేటు..

**జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్**

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమే అని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. శ్రీ చైతన్య పారా మెడికల్ వొకేషనల్ కాలేజీ మహబూబాబాద్ నందు పి.సి.పి.యన్.డి.టి చట్టం పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమము లో ఆయన మాట్లాడుతూ..ఈనాడు అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజంగానే స్త్రీలకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ. చాలా దేశాలలో బాలికలు స్త్రీల సంఖ్య బాలురు పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉందని. మన దేశంలో ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే స్త్రీల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉందని. అక్కడ దాదాపు సంపూర్ణ అక్షరాస్యత, సమాజంలో స్త్రీకి గౌరవముండటం కారణం కావచ్చును మన దేశంలోని యితర రాష్ట్రాలలో మాత్రము స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్య కంటే తక్కువ అన్నారు. దీనికి తోడు 'స్త్రీ భ్రూణ హత్యలు' అంటే పుట్టబోయేది ఆడ శిశువని తెలుసుకొని



గర్భస్రావం చేయించుకోవటం ద్వారా హత్య చేయటము చాలా విచారించవలసిన విషయం అని ఆధునిక వైద్య శాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు, పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నాయని ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. కానీ కొన్ని సాంఘిక కట్టుబాట్లు,దురాచారాలవల్ల ఆడపిల్లకి జన్మనిచ్చేందుకు వెనుకాడే తల్లిదండ్రులు, సంబంధీకులు, వారి బలహీనతలని స్వలాభానికి వాడుకొనే స్వార్థపర సంస్థలు, వ్యక్తులు ఈ సౌకర్యాలని దుర్వినియోగ పరుస్తున్నాయి.దీనిని అరికట్టాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం వారు ఒక చట్టాన్ని అమలులోనికి తెచ్చినారన్నారు. 'గర్భధారణ పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేద%శీ%) చట్టం, 1994 అంటే (ప్రీ – కాన్సెపటిషన్ అండ్ ప్రీ నటల్ డైగ్నోస్టిక్ టెక్నిక్యూ (ప్రోహిబిషన్ అఫ్ సెక్స్ సెలక్షన్ ) %ూష్%,



1994 రూపొందించారని తెల్పుతూ ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఉద్దేశ పూర్వకముగా అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు. చైతన్య పారా మెడికల్ కళాశాల చైర్మన్ మొజెస్ మాట్లాడుతూ తమ కళాశాల లో చదువుతున్న పారా మెడికల్ విద్యార్థులు రాబోయే కాలంలో వారి వారి పని ప్రదేశము లో చట్టము అతిక్రమించినట్లు గుర్తిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమల దాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు...



# వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలి

**పెరిగిన ఆయిల్ పామ్ గెలల ధరలు**

**ఆయిల్ పామ్ గెలలు ఒక టన్నుకు రూ.19,144/-**

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్.27

బుధవారం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సాగు లో వున్న ఆయిల్ పామ్,మిరప, బంతి, చామంతి, మామిడి, కూరగాయ తోటలను కాంపల్లి, ఉప్పరిగూడెం, మోదుగులగూడెం,నేరడ, జంగిలిగొండ, తదితర గ్రామాలను సందర్శించి పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు.నేరడలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు ప్రకారం ధ్యానం కొనుగోలు చేయాలని తెలిపారు. ఉద్యాన పంటల సాగు లాభదాయకం పంట మార్పిడి తో అధిక ఆదాయం-పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో రైతులు కే. ప్రభాకర్ రెడ్డి,ఎన్.రంజిత్ రెడ్డి, కళ్యాణ్, చందు, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ డి.రాజా కిషోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ బి.నాగరాజు, బిందు సేద్య అధికారులు జి.శరత్, యం.అశోక్,డి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# వనం వారి కృష్ణాపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో సన్నాలు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

(నేటి ఫోకస్ న్యూస్) ముదిగొండ మాగి ముఖేష్:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వనం వారి కృష్ణాపురం గ్రామంలో సన్నాల ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ సైదులు,గ్రామ దీపిక ధారా మణెమ్మ, చిన్నన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పనితి పాపారావు,బీసీ సెల్ అధ్యక్షుడు బత్తిన పుల్లయ్య,మాజీ ఆదర్శ రైతు మేడిద శ్రీనివాసా చారి,చెవుల రాంబాబు,కుమ్మరి పుల్లయ్య,కుమ్మరి కృష్ణ, పనితి జ్ఞాన రత్నం,గుంపుల వెంకటేష్ డ్వాక్రా మహిళలు కుమ్మరి శాంతమ్మ,కుమ్మరి గీతా కొర్లపాటి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైన హరిపిరాల విద్యార్థులు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎర్రబోయిన రామ్ చరణ్, తోట మహేష్ లు జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి లు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ టి పి సి వారు ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన ఎంపిక పోటీలలో సుమారు 13 వేల పెయింటింగ్స్ పోటీకి వచ్చాయని, అందులో బెస్ట్ వంద పెయింటింగ్స్ ను ఎంపిక చేసి ఆ విద్యార్థులకు సోమవారం హైదరాబాదులోని ఎన్టీపీసీ భవన్ లో 'సేవ్ ఎనర్జీ ఫర్ ఫ్యూచర్ జనరేషన్' అనే అంశంపై రాష్ట్ర స్థాయి



చిత్రలేఖన పోటీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో పాఠశాలకు చెందిన ఎర్రబోయిన రామ్ చరణ్ గ్రూప్- ఏ విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి బహుమతి పొంది రూ 50వేలు నగదు, గ్రూప్- బి విభాగంలో తోట మహేష్ తృతీయ బహుమతి రూ 20వేల నగదు గెలుచుకొని డిసెంబర్ 14న ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ స్టేట్ కు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం రవి, కే. సుధాకరా చారి, మధుకర్ రెడ్డి ,రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్,సిహెచ్ శంకర్, రవీందర్, తస్లీమ సుల్తానా, మహేందర్,డి సంపత్,చంద్ర ప్రకాష్ ,ఆంజనేయులు,రాజు గ్రామస్తులు మురళి, ఉప్పలయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను



పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ. 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య ,వైస్ ఛైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల, వెంకటాచారి, సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్, ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి ఛైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సిసి వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు,వెలుగు సంతోష్, సెంటర్ ఇంచార్జ్ లు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాలయేసు స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### SFI జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 27

దేవరుప్పుల మండలకేంద్రంలో బాలయేసు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో %ూూ% మన్సూర్ గారికి మెమొరండం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు.ఈ సందర్భంగా %ూహీ×% జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రంలో ఉన్న బాలయేసు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని,స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,కొడకండ్ల మండలం,రతిరాం తండా గ్రామానికి చెందిన ఒక్క చిన్న బాబు బస్సు కింద పడి చనిపోయాడని,ఆ సంఘటనకు గల కారణం స్కూల్ బస్సులకి అటెండెంట్ లేకపోవడం వలన ఈ చోటు చేసుకుందని,సరియైన శిక్షణ ఉన్న డ్రైవర్లు లేరని,అనుమతికి మించి విద్యార్థులను



బస్సులలో పాఠశాలకి తీసుకెళ్తున్నారని,బస్సు డ్రైవర్ లకి రోజు వారి వేతనం చెల్లించడం కూడా శ్రమ దోపిడీ చేస్తున్నారని,గతంలో జిల్లాలో స్కూల్ బస్ టైర్ కింద పడి విద్యార్థి చనిపోయిన సంఘటన చోటు చేసుకున్నప్పుడే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రయివేట్ పాఠశాల బస్సు లలో అటెండెంట్ నియమించాలని జిల్లా వ్యాప్తంగా తెలియజేశమని, అయినా ఉన్నతాధికారు తనికి చేయలేదని,బాలయేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ సరైన ప్రమాణాలు పాటించలేదని,పాఠశాల బస్సులను సిజ్ చేయాలని,అదే విధంగా పాఠశాల గోడలు శిదిలావస్థలో ఉన్నాయని,కనీసం ప్లాస్టింగ్ కూడా వేయలేదని,ఆ గోడలు కూలి విద్యార్థులకి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యత వహిస్తరన్నారని,

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బాలయేసు స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ నీ వెంటనే అరెస్ట్ చేయాలని,ప్రతి సంవత్సరం పేదల నుండి దాదాపుగా 10 కోట్ల ఆదాయం వసూలు చేస్తున్నారని అన్నారు.



# ఎర్ర కుంటను పరిశీలించిన దేవాదుల నీటీపారుదల,ఎగ్జిక్యుటివ్ ఇంజనీరింగ్ ప్రవీణ్ కుమార్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 27

కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ శివారు, ఎర్రకుంట ను మంగళవారం దేవాదుల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, డీఈ శ్రీకాంత్ పరిశీలించారు, చెన్నూర్ రిజర్వాయర్ సమీపంలో ఉన్న పిల్లకాలువ నుంచి నీటిని ఎర్రకుంటలోకి ప్రత్యేక పైప్లైన్ ఏర్పాటుచేసి నీటిని విడుదల చేయాలని, గ్రామస్తులు పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ,కోరగా అందుకు తగిన ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. దీంతో మంగళవారం గుత్తేదారులు కుందూరు, వెంకటేశ్వర రెడ్డి,అశోక్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధారవత్ సురేష్ నాయకులతో కలిసి అధికారులు ఎర్రకుంటను అందుబాటులో ఉన్న దేవాదుల కాలువను చెన్నూరు రిజర్వాయర్ ను సందర్శించి, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు, ఎర్రకుంట కింద 300 ఎకరాల పారకం ఉండగా 100కు పైగా రైతులు ఉన్నారు. పిల్లకాల్వకు, పైప్ లైన్ అనుసంధానం చేసి నీటిని ఎర్రగుంటలోకి వదిలితే ఆయకట్టు తోపాటు చుట్టుపక్కన కలిగిన వ్యవసాయ బోర్లలో నీటి దిగుబడి ఉంటుందని. ఎమ్మెల్యే నిర్ణయం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్. నన్ను మాస బిక్షపతి గుండబోయిన ఉప్పలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### ఎస్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని స్థానిక హైస్కూల్లో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి అధ్యక్షతన నిర్వహించిన ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్, విధానాన్ని మార్చి ఆన్ లైన్ లో ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్మకాండము చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాక్టో పక్షాన బలపరిచామని కావున ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శి జి. యాకుబ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గుంటుక యాకయ్య, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, జి.శ్రీనివాస్, సిహెచ్. రమేష్, హరికృష్ణ చారి, ప్రభాకర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.